TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 286 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.12.05.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

# బ్లడ్ మాఫియా!

హైదరాబాద్:అమృత్ తెలంగాణ: గ్రేటర్ హైదరాబాద్ బ్లడ్ మాఫియాకు అడ్డాగా మారిపోయింది. ఇప్పటి వరకు మనుషుల రక్తంతోనే వ్యాపారం చేసిన కొందరు కేటుగాళ్లు నేడు వీధి కుక్కలు, మేకలు, గొర్రెల రక్తంతో దందాకు తెర లేపారు. మూగజీవాల రక్తం నుంచి ప్లేట్‌లెట్లను తీసి మనుషులకు ఎక్కిస్తూ ప్రాణాలతో చెలగాటమాడే మాఫియా గుట్టురట్టయిన కొద్ది రోజుల్లోనే.. పెట్స్ యజమానులను బెదిరించి కుక్కల రక్తం తీసి విక్రయిస్తున్న ముఠా పట్టుబడింది. ఇటీవల ప్లాస్మాను సేకరించి అమ్ముకున్న ప్రయివేటు బ్లడ్ బ్యాంకుల లైసెన్స్‌లు రద్దు చేయగా.. ఈ ఘటనతో పలు ఆస్పత్రులపై కూడా అధికారులు నిఘా పెట్టారు.



ఆస్పత్రి సీజ్

రాయదుర్గంలో ఉన్న పెట్స్‌కేర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి మూగజీవాల రక్తంతో సాగిస్తున్న అమానవీయ దందా ఇటీవల వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంపై ఢిల్లీ నుంచి జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ అధికారులకు మెయిల్ చేయడం చేయడంతోపాటు వీధి కుక్కల రక్తాన్ని తీసి విక్రయిస్తున్నారన్న ఫిర్యాదులపై స్పందించిన సైబరాబాద్ మున్సిపల్ అధికారులు విచారణ జరిపారు. ఈ దారుణాలపై 74 పేజీల సమగ్ర నివేదికను అధికారులు సిద్ధం చేసి ఆస్పత్రిని సీజ్ చేశారు. ఆస్పత్రి యాజమాన్యం వీధి కుక్కలను బంధించి, వాటి నుంచి రెండు, మూడు సార్లు రక్తం తీసేవారని అధికారుల విచారణలో తేలింది. రక్తం తీసిన తర్వాత కొద్దిగా ఆహారం పెట్టి, మళ్లీ రక్తం తీసేవారని, ఇక ఆ కుక్కలో రక్తం లేదని నిర్ధారించుకున్నాక వాటిని శివారు ప్రాంతాల్లో పడేసేవారని అధికారులు గుర్తించారు. పదేండ్లుగా ఈ దందా సాగుతోందని, సమస్యలతో వచ్చే పెట్స్ యజమానులను భయపెట్టి, తప్పనిసరిగా రక్తం ఎక్కించాలని చెప్పి ఒక్కో బ్లడ్ యూనిట్‌కు రూ.30 వేల నుంచి రూ.60 వేల వరకు వసూలు చేస్తున్నట్టు గుర్తించారు. ఇప్పటికే ఆస్పత్రి యజమాని, ప్రభుత్వ వెటర్నరీ డాక్టర్ వెంకటేష్ యాదవ్‌ను పశుసంవర్ధక శాఖ సస్పెండ్ చేసింది.

మనుషులకు మూగజీవాల రక్తం..!

ఇదేంటి మేకల రక్తాన్ని మనుషులకు ఎక్కిస్తారా..? అని ఆశ్చర్యపోకండి.. అవును.. అక్రమ సంపాదనకు అలవాటుపడిన బ్లడ్ మాఫియా ఈ తరహా దందాను ఎంచుకున్నది. మేకలు, గొర్రెల రక్తం నుంచి ప్లేట్‌లెట్లను తీసి మనుషులకు ఎక్కిస్తూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నది. ఇటీవల మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నాగారంలో వెలుగు చూసిన ఈ ఘటన వైద్యరంగాన్ని ఉలిక్కిపడేలా చేసింది. కీసర పోలీసులు నాగారంలోని చికెన్ షాపులపై దాడులు చేయగా.. 130 ప్యాకెట్ల మేకల రక్తం దొరికింది. ఈ రక్తాన్ని కాచిగూడలోని సీఎన్కే ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్‌పోర్స్ సంస్థకు తరలించి.. అక్కడి నుంచి లేబొరేటరీల్లో ప్లేట్‌లెట్ల తయారీకి వినియోగిస్తున్నట్టు విచారణలో గుర్తించారు. ఈ 'గోట్ బ్లడ్ మాఫియా' ఎలాంటి వైద్య ప్రమాణాలు పాటించకుండా మేకలు, గొర్రెల నుంచి అక్రమంగా రక్తం సేకరించి, దాన్ని ప్లేట్‌లెట్ల తయారీకి తరలించడం అప్పట్లో తీవ్ర ఆందోళనకు గురి చేసింది.

స్వచ్ఛంద సేవ ముసుగులో వ్యాపారం

పలు బ్లడ్ బ్యాంకుల నిర్వాహకులు అత్యవసర పరిస్థితుల్లో వచ్చిన రోగులకు హోల్ బ్లడ్ సహా ప్లాస్మా, ప్లేట్లెట్స్‌ను అధిక ధరలకు విక్రయిస్తున్నట్టు ఫిర్యాదులు వెల్లువెత్తడంతో డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడులు నిర్వహించారు. పలు బ్లడ్ బ్యాంకులను గుర్తించి, లైసెన్సులను రద్దు చేశారు. హోల్ బ్లడ్ సహా ప్లాస్మా, ప్లేట్లెట్స్‌ను ఆయా బ్లడ్ బ్యాంకుల సామర్థ్యానికి మించి నిల్వ చేసి, మార్కెట్లో కృత్రిమ కొరతను సృష్టిస్తుండటంతో అధికారులు రంగంలోకి దిగారు. బ్లడ్, ప్లాస్మాను అమ్ముకుంటున్న శ్రీకర హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్, న్యూలైఫ్ ఎడ్యుకేషనల్ సొసైటీ బ్లడ్ బ్యాంకుల లైసెన్స్‌ను రద్దు చేశారు.

మూసాపేట్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో హీమో సర్వీస్ పేరిట నడుస్తున్న ఓ ల్యాబ్‌లో డీసీఏ అధికారులు ఈ తనిఖీలు చేశారు. డీసీఏ లైసెన్స్ లేకుండా నడిపిస్తున్న ఈ ల్యాబ్ నుంచి తెలంగాణ, కర్నాటక, ఏపీలోని పలు ఫార్మా కంపెనీలు, హాస్పిటళ్లు, రీసెర్చ్ ల్యాబ్స్‌కు రక్తం, ప్లాస్మాను అక్రమంగా విక్రయిస్తున్నట్టు అధికారులు గుర్తించారు. మియాపూర్ మదీనగూడలోని శ్రీకర్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్, దారుల్‌షిఫాలోని అబిద్ అలీఖాన్ లయన్స్ ఐ హాస్పిటల్స్‌లో ఉన్న న్యూలైఫ్ ఎడ్యుకేషన్ సొసైటీ బ్లడ్ సెంటర్ వాళ్లు డోనర్ల నుంచి రక్తాన్ని సేకరించి, ప్లాస్మాఫెరెసిస్ అనే ప్రక్రియ ద్వారా రక్తం నుంచి ప్లాస్మాను వేరు చేసి, హీమో సర్వీసెస్‌కు అమ్ముతున్నట్టు విచారణలో తేలింది. దీంతో ఆ రెండు బ్లడ్ బ్యాంకుల్లో సోదాలు చేసి ప్లాస్మా అమ్మకాలకు సంబంధించిన ఆధారాలను అధకారులు స్వాధీనం చేసుకున్నారు. 2016 నుంచి ఈ దందా జరుగుతోందనీ, లైసెన్స్ రద్దు చేసే నాటికి 6 వేల యూనిట్లకుపైగా ప్లాస్మా యూనిట్లను హీమో సర్వీస్ సేకరించిందని డీసీఏ అధికారులు గుర్తించారు. ఒక్కో యూనిట్ ప్లాస్మాను రూ.700కు కొని, రూ.3,800కు అమ్ముతున్నట్టు గుర్తించారు.

ఆస్పత్రులు, బ్లడ్ బ్యాంకులపై నిఘా

ఇటీవల వరుస బ్లడ్ మాఫియా ఘటనలతో నగరంలోని అన్ని ప్రయివేటు పెట్ హాస్పిటల్స్, బ్లడ్ బ్యాంకులపై అధికారులు నిఘా పెట్టారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, డ్రగ్స్ కంట్రోల్, మెడికల్ కౌన్సిల్, వెటర్నరీ శాఖ, జీహెచ్ఎంసీ, పోలీసులు కలిసి బ్లడ్ బ్యాంకులు, బయోలాజికల్ ఉత్పత్తుల ల్యాబ్స్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని చూస్తున్నట్టు సమాచారం.

# బండి భగీరథ్ పోక్సో కేసు.. విచారణ కోసం ప్రత్యేక టీం




హైదరాబాద్:అమృత్ తెలంగాణ: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పై నమోదు అయిన పోక్సో కేసుపై సమగ్ర విచారణ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం ఈ మేరకు రాష్ట్ర డీజీపీని ఆదేశించారు సీఎం. కేసులో పక్షపాత ధోరణి లేకుండా విచారణ చేయాలని.. బాధితులకు న్యాయం జరగాలని సూచించారు. హైదరాబాద్ సిటీలోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పై పోక్సో కేసు నమోదు అయ్యింది. 17 ఏళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు బాధిత కుటుంబం కంప్లయింట్ చేసింది. మే 8వ తేదీన కంప్లయింట్ చేస్తే.. ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీ సీవీ ఆనంద్ ను ప్రశ్నించారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రధాని మోదీ పర్యటన, భద్రతా ఏర్పాట్లలో సిబ్బంది బిజీగా ఉండటంతో ఆలస్యం అయినట్లు వెల్లడించారు డీజీపీ.

# పకడ్బందీగా బాసర మాస్టర్ ప్లాన్ అమలు



ముధోల్ : అమృత్ తెలంగాణ:నిర్మల్ జిల్లా బాసర మండలంలోని శ్రీజ్ఞాన సరస్వతి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలుపై అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. బాసర ఆలయ మాస్టర్ ప్లాన్ అమలు తదితర అంశాలపై ఆదివారం రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, నిర్మల్ కలెక్టర్ భవేశ్ మిశ్రా సమీక్షించారు. ముందుగా అధికారులు సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణం, మహంకాళి అమ్మవారి ఆలయం, వ్యాస గుహ తదితర ప్రాంతాలు తిరిగి చూశారు. మాస్టర్ ప్లాన్ అమలు గురించి కీలక అంశాలు చర్చించారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ.. బాసర మాస్టర్ ప్లాన్ అమలుతో ఆలయ రూపురేఖలు మారనున్నాయని చెప్పారు. బాసర క్షేత్రం ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. రూ.225కోట్లతో బాసర ఆలయాన్ని ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్టు చెప్పారు. కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ.. బాసర ఆలయ అభివృద్ధి కోసం ఇటీవల ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారని చెప్పారు. సందర్శకులకు సకల సౌకర్యాలతో ఆలయ నిర్మాణం జరుగుతుందన్నారు.

రానున్న గోదావరి పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, ఆలయ ఈఓ అంజనాదేవి, తహసీల్దార్ పవన్ చంద్ర, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ ఏడాది యధావిధిగా ఇంటర్ అడ్మిషన్లు



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:ఈ ఏడాది యధావిధిగా ఇంటర్మీడియట్ ప్రవేశాలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్ విలీనంపై ఆయన ఆదివారం సంబంధిత అధికారులతో సమీక్ష?ంచారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రవేశాలకు సమయం తక్కువగా ఉ ఒడడం, విలీన ప్రక్రియకు పలు సాంకేతిక సమస్యలు అడ్డుగా ఉండడంతో విద్యార్థుల ప్రయోజనాలకు భంగం వాటిల్లకూడదని పాత పద్ధతిలో అడ్మిషన్లు చేపట్టాలని సూచించారు. ఇంటర్మీడియట్‌ను రద్దు చేసి సీబీఎస్ఈలో తరహాలో 11, 12 తరగతులు నిర్వహించాలనీ, ఫలితంగా డ్రాపౌవుట్స్ గణనీయంగా తగ్గుతాయని తెలంగాణ విద్యా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. 'సీబీఎస్ఈతో పాటు మెజారిటీ రాష్ట్రాలు 11, 12 తరగతుల విధానాన్ని అనుసరిస్తున్నాయి. మన రాష్ట్రంలో మాత్రం ఇంటర్మీడియట్ విద్య వేరుగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి వరకు చదివిన విద్యార్థుల్లో అత్యధికులు ఆ తర్వాత ఇంటర్మీడియట్‌కు వేరుగా ఉన్న కళాశాలల్లో చేరడం లేదు. అప్పటితో విద్యను నిలిపివేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్‌ను వేరుగా కాకుండా 11, 12 తరగతులుగా కొనసాగించాలి' అని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇదే అంశాన్ని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సైతం తన నివేదికలో పేర్కొందన్నారు. ఇటీవల ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు నిలిపివేస్తూ అధికారులు ప్రకటన విడుదల చేయడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి ఆందోళన వ్యక్తం చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది పాత పద్ధతిలోనే కొనసాగాలని సర్కార్ నిర్ణయించిందని సీఎం తెలిపారు. విలీనంతో ముడిపడిన సాంకేతిక సమస్యలను అధ్యయనం చేయాల్సి ఉన్నందున ఈ ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయాలన్నారు. విలీన ప్రక్రియకు సంబంధించి భాగస్వాములతో విస్తృతంగా సంప్రదింపులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై నియమించిన కమిటీ అధ్యయనం చేసి తన నివేదిక సమర్పించాలని సూచించారు. అనంతరం శాసనసభలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కమిషనర్ యోగితా రాణా తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఎనిమిది అంశాల్లో రాష్ట్రానికి సహకరించండి



హైదరాబాద్ అమృత్ తెలంగాణ:తెలంగాణ రాష్ట్రానికి అత్యంత కీలకమైన ఎనిమిది అంశాల్లో కేంద్ర ప్రభుత్వం సహకరించాలని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ప్రధాని మోడీకి ఆదివారం బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవనం అనేవి తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశాలని పేర్కొన్నారు. మెట్రో ఫేజ్-2కు వెంటనే కేంద్రం ఆమోదం తెలపాలని, రూ.38,595 కోట్ల విలువైన విస్తరణ ప్రాజెక్టును జాయింట్ వెంచర్‌లో చేపట్టాలని కోరారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు ప్రత్యేక ఆర్థిక సహాయం ప్రకటించాలని, ఈ ప్రాజెక్టును జాతీయ స్థాయి అర్బన్ రివర్ రీస్టోరేషన్ ప్రాజెక్టుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. బాపూఘాట్ గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ అనుమతులు ఇవ్వాలని పేర్కొన్నారు.

పీసీసీ చీఫ్ తన లేఖలో పేర్కొన్న ఇతర అంశాలు...

-రీజినల్ రింగ్ రోడ్ ఉత్తర భాగానికి వెంటనే ఫైనాన్షియల్ అప్రూవల్ ఇవ్వాలి

-దక్షిణ భాగం నిర్మాణానికి కూడా కేంద్ర అనుమతులు మంజూరు చేయాలి

-రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టును 100 శాతం కేంద్ర నిధులతో చేపట్టాలి

-హైదరాబాద్-అమరావతి-బందర్ పోర్ట్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించాలి

-హైదరాబాద్-బెంగళూరు హైస్పీడ్ కారిడార్ అభివృద్ధికి కేంద్రం చొరవ చూపాలి

-రేడియల్ రోడ్ల నిర్మాణానికి రూ.45 వేల కోట్ల సహాయం చేయాలి

-హైదరాబాద్ సిగల్ ఫ్రీ ప్రాజెక్టుకు కేంద్రం తగినన్ని నిధులు ఇవ్వాలి

-ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లకు సహకారమందించాలి

-హైదరాబాద్ ఫ్యాబ్ సిటీకి సెమీకండక్టర్ మిషన్ కింద ప్రాధాన్యం ఇవ్వాలి

-కేంద్ర పరిశీలనలో ఉన్న సెమీకండక్టర్ ప్రాజెక్టులకు తుది ఆమోదం తెలిపాలి

-తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు మహారాష్ట్ర ప్రభుత్వం నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇచ్చేట్టు చూడాలి

-తెలంగాణ విభజన హామీలను పూర్తిగా అమలు చేయాలి

-కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని పూర్తి స్థాయి యూనిట్‌గా అభివృద్ధి చేయాలి

-కొత్త జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ పాఠశాలలు మంజూరు చేయాలి.

# కార్పొరేట్ లాభాపేక్ష వల్లే పర్యావరణ కాలుష్యం

అమీన్‌పూర్ : కార్పొరేట్ లాభాపేక్ష వల్లే పర్యావరణ కాలుష్యం ఏర్పడుతోందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. మేడే ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని సీఐటీయూ, ఐద్వా ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో బీరంగూడలోని భ్రమరాంబిక నగర్, మాస్టర్ మైండ్ స్కూల్ ఆవరణలో ఆదివారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి, ఈఎసఐ రామచంద్రా పురం ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని చుక్క రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓ వైపు ఎండలు తీవ్రంగా ఉండగా.. మరోవైపు వర్షాలు కురవడం ప్రకృతి వైపరీత్యమన్నారు. కార్పొరేట్ కంపెనీలు కేవలం లాభాల కోసం పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నాయని, ఫలితంగా సామాన్య ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని అన్నారు

# ఇండ్ల గణన ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.




ఇండ్ల గణన ప్రక్రియ ను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్

నిర్మల్ జిల్లా మే 11అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాలో జనగణన ప్రక్రియలో భాగమైన హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం, నిర్మల్ గ్రామీణ మండలం తల్వేద గ్రామంలో జనగణనకు సంబంధించి చేపట్టిన హౌస్ లిస్టింగ్ ప్రక్రియ తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హౌస్ లిస్టింగ్ ప్రక్రియకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జనగణన ప్రక్రియలో ఇండ్ల గణన అనేది అత్యంత కీలకమని అన్నారు. నిర్ణీత గడువులోగా హౌస్ లిస్టింగ్ ప్రక్రియను ఎటువంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని వివరించారు. నిబంధనల ప్రకారం జనగణనకు సంబంధించి ఇంటి నంబర్లను కేటాయించాలని చెప్పారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి, జిపిఓ లు జనగణన అధికారుల వెంబడి ఉండాలని పేర్కొన్నారు. జనగణన అధికారులకు అందించిన ఎన్యుమరేషన్ కిట్ లను పరిశీలించారు. జనగణ అధికారులు తప్పనిసరిగా తమ వెంట ఓఆర్ఎస్ పొట్లాలు ఉంచుకోవాలని సూచించారు. ఎండలు అధికంగా ఉన్నాయని,

అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ హౌస్ లిస్టింగ్ ప్రక్రియను చేపట్టాలన్నారు స్థానికులతో మాట్లాడుతూ, జనగణన ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలన్నారు. అధికారులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పి వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఓ జీవరత్నం, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపిఓ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ లక్ష్మి, జనగణన అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపులో జాప్యం వద్దు: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



ధాన్యం తరలింపులో జాప్యం వద్దు అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం

నిర్మల్ జిల్లా మే 11 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాలో కొనుగోలు కేంద్రాల నుంచి వరి ధాన్యం తరలింపు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం సేకరణ, రవాణాపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని, కొనుగోలు కేంద్రాల్లో ఎక్కువకాలం నిల్వ ఉంచరాదని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ధాన్యం రాక మరింత పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో అదనపు లారీలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. అవసరానికి తగ్గట్టుగా రవాణా వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలని, ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ పనులకు సరిపడా హమాలీలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజూ ఎంత ధాన్యం తరలించారనే వివరాలను ఎప్పటికప్పుడు నివేదించాలని ఆదేశించారు. ఇప్పటివరకు జరిగిన ధాన్యం

తరలింపు ప్రక్రియ, కొనుగోలు కేంద్రాల్లో సిద్ధంగా ఉన్న నిల్వల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, లారీ ట్రాన్స్‌పోర్ట్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## విద్యా వారోత్సవాల్లో అధికారులు భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




నిర్మల్ జిల్లా కలెక్టరేట్లో ప్రజావాణిలో ఫిర్యాదుదారుల దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్

నిర్మల్ జిల్లా మే 11 అమృత్ తెలంగాణ నిర్మల్ కలెక్టర్ ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందే వినతులను ఏమాత్రం జాప్యం చేయకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్నారని, వారి వినతులపై అధికారులు సానుకూల దృక్పథంతో స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వివిధ శాఖల మధ్య సమన్వయం ఉంటేనే సమస్యల పరిష్కారం వేగవంతమవుతుందని తెలిపారు. ప్రజావాణిలో భాగంగా ప్రజలు ప్రధానంగా విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సమర్పించారు. అధికారులు, సిబ్బంది విధిగా కార్యాలయ సమయాలను పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు. 'ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా జిల్లావ్యాప్తంగా విద్యా వారోత్సవాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో మండల ప్రత్యేక అధికారులు చురుకుగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు.

ఈ నెల 15న నిర్వహించనున్న 'లైబ్రరీ డే' సందర్భంగా అధికారులు పెద్ద ఎత్తున పుస్తకాలను వితరణ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చాక్ పల్లి లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్..

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మే 11అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని చాక్ పల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ సుధాకర్ ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదే విధంగా రైతులకు ఇబ్బందులు లేకుండా గన్ని బ్యాగుల కొరత లేకుండా సెంటర్ నిర్వాహకులు అధికారులు ఎప్పటికప్పుడు వారికి అందుబాటులో ఉండి సహకరించాలని కోరారుఈ కార్యక్రమంలో (ఐకేపీ ) సిసి ముత్యం, సాయన్న అశోక్ ఉప సర్పంచ్ కళ్యాణ్ ప్రవీణ్, గ్రామ పెద్దలు ఖదీర్ ఎండి నజీర్ సాగర్ పటేల్ జెడ్ల రాజేశ్వర్ చిన్నయ్య సతీష్ సామాజిక కార్యకర్త సయ్యద్ కలీం, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు




చాక్ పల్లి లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ మేదరి సుధాకర్

# జనగణన ప్రక్రియలో ప్రజలంతా భాగస్వామ్యం అవ్వాలి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




నిర్మల్ జిల్లా మే 11 అమృత తెలంగాణ జనగణన ప్రక్రియలో ప్రజలంతా భాగస్వామ్యం అవ్వాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జనగణన ప్రచార వాహనాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రచార వాహనం ద్వారా జిల్లాలో ప్రజలకు జనగణన ప్రక్రియపై విస్తృత అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. జనగణన ప్రక్రియకు సంబంధించి సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియ ఆదివారంతో ముగిసిందని, జిల్లాలో సుమారు 20 వేల మంది ప్రజలు స్వయంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ పూర్తి చేసుకున్నారని వివరించారు. నేటి నుంచి జూన్ 9వ తేదీ వరకు హౌస్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో జనగణన నిర్వహణ కోసం సుమారు 1,400 మంది ఎన్యుమరేటర్లు, 200 మందికి పైగా సూపర్వైజర్లను నియమించినట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో ఎన్యుమరేటర్లు 33 ప్రశ్నలు అడుగుతారని, ప్రజలంతా అధికారులకు సరైన సమాచారం అందించి సహకరించాలని కోరారు. అందజేసే వివరాలన్నీ పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. ఈసారి జనగణన ప్రక్రియ మొత్తం కాగిత రహితంగా, పూర్తిస్థాయి డిజిటల్ విధానంలో నిర్వహించబడుతుందని తెలిపారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పూర్తైన అనంతరం రెండో దశ జనగణన చేపట్టనున్నట్లు వెల్లడించారు. అలాగే జిల్లాలోని ప్రతి మండలం, పట్టణంలోని వార్డుల్లో ప్రత్యేక ప్రచార రథం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 2 లక్షల ఇళ్లలో సర్వే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో ఇంటి వివరాల నమోదు ప్రక్రియకు కేవలం 3 నుండి 4 నిమిషాల సమయం మాత్రమే పడుతుందని, ప్రజలు ఎలాంటి అపోహలు లేకుండా ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సీపీఓ జీవరత్నం, డీపీఆర్వో విష్ణువర్ధన్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విత్తన సంస్థ పంపిణీ చేసే సీడ్స్ రైతులు వినియోగించేలా ప్రోత్సహించాలి: రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మెన్ అన్వేష్ రెడ్డి.




విత్తన డీలర్ల అవగాహన సదస్సులో రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి కలెక్టర్ భవేష్ మిశ్రా డీలర్లతో మాట్లాడుతూ విత్తన సంస్థ పంపించేసే విత్తనాలనే సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు



నిర్మల్ జిల్లా మే 11అమృత్ తెలంగాణ రాష్ట్ర విత్తన సంస్థ పంపిణీ చేసే సీడ్స్ రైతులు వినియోగించేలా రైతులను ప్రోత్సహించాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మెన్ అన్వేష్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మెన్ అన్వేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తో కలిసి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మెన్ మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి, వారి ఉన్నతికి విత్తన సంస్థ పనిచేస్తుందని, డీలర్లు అందరూ ప్రభుత్వం తయారు చేసే విత్తనాలు రైతులు సాగు చేసుకునేలాగా ప్రచారం కల్పించాలన్నారు. విత్తనాభివృద్ధి సంస్థ పంపిణీ చేసే విత్తనాలు అన్ని నాణ్యతా పరంగా ఉత్తమమైనవి అని అన్నారు. ధర తక్కువ ఉండటంతో పాటుగా, దిగుబడి కూడా అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. అనుమతులు లేని ప్రైవేట్ విత్తనాల కంపెనీలు రైతులను ప్రలోభాలకు గురిచేస్తూ, నాసిరకం విత్తనాలు అమ్ముతున్నాయని వివరించారు. దీని ద్వారా రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. డీలర్లు ఎట్టిపరిస్థితుల్లో నకిలీ విత్తనాలు విత్తనాలు రైతులకు అమ్మరాదని హెచ్చరించారు. సహకార సంఘాలు, మహిళా సంఘాలు విత్తన సంస్థ యొక్క విత్తనాలు రైతులకు అందించాలని తెలిపారు. విత్తనాభివృద్ధి సంస్థ సీడ్స్ వల్ల రైతులకు లాభాలు: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా. విత్తనాభివృద్ధి సంస్థ సరఫరా చేసే విత్తనాలు వల్ల రైతులకు చాలా లాభాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. సంస్థ తయారు చేసే విత్తనాలు అన్ని ఎన్నో నాణ్యతా పరీక్షల తర్వాత విపణిలోకి వస్తాయన్నారు. ఈ విత్తనాలు సాగు చేయడం ద్వారా రైతులు ఎక్కువ లాభాలు పొందగలుగుతారని చెప్పారు. అలాగే నకిలీ విత్తనాల నుంచి కూడా రైతులు నష్టపోకుండా ఉంటారని అన్నారు. విత్తన డీలర్లు అందరూ రైతులు ప్రభుత్వం సరఫరా చేసే విత్తనాలు వినియోగించేలా ప్రోత్సహించాలని తెలిపారు ఈ సమావేశంలో నిర్మల్, ఆదిలాబాద్ వ్యవసాయ శాఖ అధికారులు అంజి ప్రసాద్, శ్రీధర్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు భీమ్ రెడ్డి, అబ్దుల్ హాది, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, ఇతర అధికారులు, విత్తన డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్య తీర్చిన మొగిలిపేట సర్పంచ్ : గోల్కొండ కళారమేష్.

మలాపూర్ అమృత్ తెలంగాణ మే 11: మండలం లోని మొగిలిపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఈజీఎస్ నిధులలో భాగంగా 8 లక్షల రూపాయలతో టాయిలెట్స్ నిర్మించి ఇన్ని రోజులు మన పాఠశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్య నేటితో ముగిసింది అని తెలియజేస్తూ నాణ్యతతో కూడిన టాయిలెట్స్ నిర్మించి ఈరోజు సర్పంచ్ కళా రమేష్ చేతుల మీదుగా ప్రారంభం చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దండవేని రాజేందర్ మరియు వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మరియు మండలంలోని నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది



# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత:జిల్లా కలెక్టర్ రాజర్షిషా





సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా



హాజరైన దివ్యాంగులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ దివ్యాంగుల సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన – ప్రగతిప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక డైట్ కళాశాల ఆవరణలో విద్యాశాఖ, సమగ్ర శిక్షా, ఎలింకో సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగ చిన్నారులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుమారు 250 మంది దివ్యాంగ చిన్నారులకు వారి అవసరాలకు తగినట్లుగా వివిధ రకాల సహాయక పరికరాలను పంపిణీ చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. వారి కోసం గతంలో నిర్వహించిన రిజిస్ట్రేషన్ల ద్వారా ఇప్పటికే సదరం సర్టిఫికేట్లు, పెన్షన్ల సమస్యలను పరిష్కరించామని, ఇంకా పెన్షన్లు రాని అర్హులైన చిన్నారులందరికీ త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలో దివ్యాంగ చిన్నారుల కోసం సుమారు ?2 కోట్లతో ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాల వసతి కల్పించేందుకు సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేశామని వెల్లడించారు. చిన్నారుల భవిష్యత్తు కోసం వారిని క్రమం తప్పకుండా భవితా కేంద్రాలకు, పాఠశాలలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. పాఠశాలలకు రాలేని స్థితిలో ఉన్న పిల్లలకు 'హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్' అందిస్తామని, ప్రతి గురువారం వైద్యుల ద్వారా స్పీచ్ థెరపీ వంటి సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. చిన్నారులు ఈ ఉపకరణాలను వాడుతూ నిరంతరం అభ్యాసం చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ఆకాంక్షించారు. ఆర్థిక స్వావలంబన దిశగా 18 ఏళ్లు నిండిన దివ్యాంగులకు లేదా వారి తల్లిదండ్రులకు కిరాణా దుకాణాలు, జిరాక్స్ సెంటర్లు వంటి చిన్న తరహా యూనిట్ల ఏర్పాటుకు ఆర్థిక పునరావాస పథకాల కింద మద్దతు ఇస్తామని, అర్హులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

అనంతరం కలెక్టర్ అధికారులతో కలిసి దివ్యాంగ చిన్నారులకు ఉపకరణాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, డిఆర్డీఓ రవీందర్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, కోఆర్డినేటర్ తిరుపతి, ఏంఈఓ సోమయ్య, ఎలింకో ప్రతినిధులు రోహిణి, దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిబిరాల్లో విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా





దబల వాయిస్తున్న జిల్లా కలెక్టర్ దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ వేసవి శిబిరాల్లో విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం ఆదిలాబాద్ గ్రామీణ మండలం యాపల్‌గూడ పిఏం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'విద్యా వారోత్సవాల' సందర్భంగా సమ్మర్ క్యాంప్, బడి బాట కార్యక్రమాలను అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సమ్మర్ క్యాంపులో స్వయంగా తబలా, హార్మోనియం ను వాయించి విద్యార్థులను ఉత్సాహ పరిచారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేటి నుండి ఈనెల 17వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులకు భారం లేకుండా, ఉచితంగా పాఠశాలల్లోనే 15 రోజుల పాటు వేసవి శిబిరాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు. విద్యార్థులు తమ ఆసక్తిని బట్టి మ్యూజిక్ (హార్మోనియం, తబలా), కోడింగ్, యోగా, క్రీడల్లో నైపుణ్యం సాధించాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 'టాలెంట్ మేళా' నిర్వహిస్తామని, నిరంతరం అభ్యాసం చేయడం ద్వారానే నైపుణ్యం వస్తుందని హితవు పలికారు. ఈ అకడమిక్ ఇయర్ నుండి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా, జిల్లాలో ప్రారంభమైన జనగణన ప్రక్రియకు ప్రజలు సహకరించాలని, ఎన్యూమరేటర్లు ఎటువంటి వ్యక్తిగత సమాచారం లేదా ఓటిపిలు అడగరని, ప్రజలు అపోహలు పడకుండా వివరాలు అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వినోద్ రెడ్డి, సర్పంచ్ నీరోష్ , ఉప సర్పంచ్ సర్పంచ్ దత్తు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, మామిళ్ళ పార్వతి, ఎంఈఓ రమేష్ రెడ్డి, ఏఏమో లక్ష్మణ్, సెక్యూరిటీ సెక్రటరీ సెక్టోరియల్ అధికారి రఘు రమణ, సంతోష్, లింగు, ఉపాధ్యాయులు కట్టా వేణు, కె.శ్రీనివాస్ రెడ్డి, జావిద్ అలి, స్వామి, అధికారులు, విద్యార్థులు, సాంస్కృతిక సారథి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉట్నూర్‌లో ఈ నెల 15న మెగా జాబ్ డ్రైవ్:జిల్లా కలెక్టర్ రాజర్షిషా






అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ నెల 15వ తేదీన ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదికగా భారీ మెగా జాబ్ డ్రైవ్–2026 నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మెగా జాబ్ డ్రైవ్–2026' కు సంబంధించిన పోస్టర్ ను ఆయన అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లా యంత్రాంగం, ఐటిడిఏ ఉట్నూర్ సహకారంతో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఉపాధి మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మేళాలో టెక్ మహీంద్రా, హెటెరో, అపోలో ఫార్మసీ, ముత్తూట్ ఫైనాన్స్, స్టార్టెక్ వంటి సుమారు 20కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని వారు పేర్కొన్నారు. ఫైనాన్స్, మార్కెటింగ్, హెచ్.ఆర్, ఫార్మసీ విభాగాల్లో వందలాది ఖాళీలను భర్తీ చేయనున్నట్లు వివరించారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అభ్యర్థులందరూ ఈ అవకాశానికి అర్హులని, ఎంపికైన వారికి స్థానిక ప్రాంతాలతో పాటు ఇతర ప్రధాన నగరాల్లోనూ ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 15వ తేదీన (శుక్రవారం) ఉదయం 10 గంటలకు తమ విద్యార్హత ధ్రువపత్రాలతో ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు హాజరుకావాలని కోరారు. ఏజెన్సీ ప్రాంత నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని, ఇతర సమాచారం కోసం 9989717139, 9494559027, 9553141962 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రతాప్ సింగ్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా కంటి స్కానింగ్ యంత్రాల పంపిణీ



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ సదరం క్యాంపులకు వచ్చే చిన్నారులకు కంటి పరీక్షలు నిర్వహించి, వైకల్య శాతాన్ని ఖచ్చితంగా నిర్ధారించేందుకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అత్యాధునిక స్కానింగ్ యంత్రాలను సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యులకు అందజేశారు. ఈ యంత్రాలను సెర్ప్ సీఈఓ ద్వారా హైదరాబాద్ నుండి పంపించగా, వీటిని ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ నుండి ప్రత్యేకంగా తీసుకురావటం జరిగిందన్నారు. ఈ పరికరాల వల్ల జిల్లాలో కంటి వైద్య సేవలు మరింత వేగవంతం కానున్నాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రా, డిఆర్ఓ స్రవంతి, డిఆర్డీఓ రవీందర్, జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, ఏపీఓ శేషారావు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎం బి బియస్ పూర్తి చేసిన బానుశ్రీ కి సన్మానం



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: మే 11 జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామ మాజీ ఎంపిటిసి పెంట లక్ష్మీ – లింబద్రి దంపతుల ప్రథమ పుత్రిక పెంట బానుశ్రీ వైద్య విద్యలో రాణించి ఎంబీబీఎస్ పట్టా అందుకున్నారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రముఖ విద్యాసంస్థ రాజీవ్ గాంది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)లో ఆమె తన వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేశారు. ఈసందర్భంగా వేములకుర్తి గ్రామంలో డాక్టర్ పెంట బానుశ్రీ నీ తన నివాసం లో సర్పంచ్ తరి రామనుజం, యామపుర్ సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న లు శాలువలతో

సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు నాంపల్లి వెంకటాద్రి, బుర్రి ముత్యం,పెంట లింబద్రి, పంచాయతీ కార్యదర్శి గుడురు శ్రీకాంత్,పుప్పాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ గర్ల్స్ గోల్ షాట్ బాల్ జాతీయ ఛాంపియన్‌షిప్ కార్యక్రమానికి హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి






అదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డిని సన్మానిస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్‌లోని ఒక్లే స్కూల్ లో నిర్వహించిన 4వ జూనియర్ గర్ల్స్ గోల్ షాట్ బాల్ నేషనల్ ఛాంపియన్‌షిప్ కార్యక్రమంలో ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్,మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష, మాజీ మంత్రి జోగు రామన్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారిణులు, నిర్వాహకులు, కోచ్‌లు మరియు ప్రతినిధులను ఆయన అభినందించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీల నిర్వహణ ఆదిలాబాద్ జిల్లాకు గౌరవకారణమని అన్నారు. కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోగా, పలువురు క్రీడాసంఘాలప్రతినిధులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ నాణ్యత ప్రమాణాలు పాటించాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అమృత్ తెలంగాణలి మంచిర్యాల జిల్లా న్యూస్ మే 11, 2026: జిల్లాలో ఆహార భద్రత శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరు నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, మంచిర్యాల ఎ సి పి ప్రకాష్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ వాసు రామ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మహేష్ లతో కలిసి ఆహార భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థల నుండి ఆహార భద్రత శాఖ అధికారులు ఆహార నమూనాలు సేకరించి నాణ్యత ప్రమాణాలు పరీక్షించాలని తెలిపారు. ప్రతి నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని, వివిధ యాజమాన్యాల క్రింద కొనసాగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను పరీక్షించాలని, ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థలలో కలిగి ఉన్న ఆహారం కాల పరిమితి, నాణ్యత పరీక్షించాలని, సంబంధిత సంస్థలు కలిగి ఉన్న ధ్రువపత్రాలు పరిశీలించాలని, సరైన పత్రాలు లేని సంస్థలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాల పరిమితి ముగిసిన ఆహార పదార్థాలు లభించినట్లయితే పూర్తి వివరాలతో నివేదిక అందించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆహార పదార్థాల నాణ్యత సంబంధించిన ఫిర్యాదుల కొరకు 7981904028 నంబర్ లో సంప్రదించవచ్చని, ఆన్ లైన్ లో https://foscos.fssai.gov.in వెబ్ సైట్ ద్వారా సంబంధిత వివరాలతో పాటు ఫోటో అప్ లోడ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. పాఠశాలలు పునః ప్రారంభం తర్వాత అంగన్వాడీలలో ఆహార నాణ్యతను పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో గత త్రైమాసికంలో మొత్తంగా 4 కేసులు నమోదు కాబడి 95 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. ఆహార భద్రత విషయంలో తప్పులను పునరావృతం చేస్తే ఆహార సంబంధిత లైసెన్స్ క్యాన్సల్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి





అమృత్ తెలంగాణలి మంచిర్యాల జిల్లా న్యూస్ మే 11, 2026: ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ రాష్టంలో త్వరలో చేపట్టే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమములో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు ప్రతి ఇంటింటిని సందర్శించి వివరాలు సేకరించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలను ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచారం చేయాలని, మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి స్వయం సహాయక సంఘాల సభ్యుల సహకారం తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, మ్యాపింగ్ ప్రక్రియపై వారి అనుమానాలను నివృత్తం చేయాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న ఫారం-6, 7, 8 లను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని,

ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో మ్యాపింగ్ చేసుకునేలా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో స్పష్టమైన జాబితా రూపకల్పన చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ టౌన్ పరిధిలోని లాడ్జీలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్లి లాడ్జీలు, హోటళ్ల నిర్వాహకులు పోలీస్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశాల మేరకు నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్మల్ టౌన్ పరిధిలోని లాడ్జీలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. లాడ్జీలు, హోటళ్లలో బసకు వచ్చే ప్రతి వ్యక్తి పూర్తి వివరాలు నమోదు చేయాలని, ఆధార్ వంటి గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని పోలీసులు సూచించారు. సీసీ కెమెరాలు ఎల్లప్పుడూ పనిచేసేలా చూసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. లాడ్జీలు, హోటళ్లలో మద్యం సేవించడం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు అనుమతి ఇవ్వరాదని హెచ్చరించారు. మైనర్ బాలికలు లేదా అనుమానాస్పద పరిస్థితుల్లో వచ్చిన వ్యక్తుల వివరాలను తప్పనిసరిగా ధృవీకరించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన లాడ్జీ, హోటల్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్ తో పాటు, పట్టణ ఇన్స్పెక్టర్ సమ్మయ్య, సిబ్బంది ఉన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ సూచిక మనోజ్ పవన్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర కళాశాల ఆదిలాబాద్లో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" తొలి కార్యక్రమం ఘనంగా నిర్వహణ ఆదిలాబాద్, "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 7 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తొలి రోజు ప్రారంభోత్సవం మరియు ప్రచార కార్యక్రమ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆదిలాబాద్ లో సోమవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వార్డు నంబర్ 36 వార్డు సభ్యులు సూచిక మనోజ్ పవన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ దేవీచంద్ చౌహాన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం షేక్ ఫజ్లూర్ రహ్మాన్, జూనియర్ లెక్చరర్ పర్యవేక్షణలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కళాశాలలో ఏర్పాటు చేసిన బాలికల వాష్రూమ్ను ప్రారంభించడంతో పాటు ×ఖీం మరియు ×ఐూం బోర్డులను ఆవిష్కరించారు. ఇవి విద్యార్థుల అవగాహన మరియు విద్యాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేయబడ్డాయి. కార్యక్రమంలో భాగంగా ప్రచార కార్యక్రమాలు, బ్రోచర్లు, పోస్టర్లు, పాంప్లెట్ల పంపిణీతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మరియు విద్యా అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, ప్రవేశాలు మరియు విద్యా ప్రోత్సాహంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు నాణ్యమైన విద్య అందించడంలో మరియు విద్యార్థులను ఉన్నత విద్య, మంచి భవిష్యత్తు వైపు ప్రోత్సహించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధ్యాపకులు మరియు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు తహ్నియత్ జబీన్, నారాయణ రెడ్డి, నాగేశ్, శ్రీనివాస్, సల్మా సుల్తానా, అమ్తుల్ రఖీబ్ ఇఫ్ఫత్, ప్రభావతి, సమీనా ఆఫ్రీన్, వినాయక్ వాంకర్, సంగీత, మాలిక్ అర్జున్, మనోజ్ మరియు ఎం.డి. జునైద్ పాల్గొన్నారు. అలాగే నాన్-టీచింగ్ సిబ్బందిలో గణేష్, సయ్యద్ అనీస్, శంకర్ తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతానికి సహకరించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యా సదుపాయాలను వినియోగించుకొని విద్యాభివృద్ధి మరియు సామాజిక పురోగతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు



రిబ్బన్ కట్ చేస్తున్న కౌన్సిలర్ సూచిక మనోజ్ పవన్

## గుండాల సర్పంచ్ రషీద్ ని పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్




అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ఇచ్చోడ మండలంలోని గుండాల గ్రామ సర్పంచ్ రషీద్ సోదరుడు నిన్న స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారిని నివాసంలో గుండాలలో కలిసి పరామర్శించారు. భావోద్వేగానికి గురైన రషీద్ గారిని ఓదార్చారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లైనా తగ్గేదేలేదు.. ..



కన్నడ బ్యూటీ ప్రణీత అందం..అభినయం చూసి టాలీవుడ్ లో పెద్ద హీరోయిన్ అవుతుందని భావించారంతా. ఆ తరహాలో కొన్ని సినిమాలు చేసింది. స్టార్ హీరోలతో తెరను పంచుకోవడంతో ఆరోజు కాకపోతే తర్వాతైనా పెద్ద స్టార్ కాకుండాపోతుందా? అని ఓ సెక్షన్ ఆడియన్స్ విశ్వసించారు. కానీ అది జరగలేదు. 'బావ' సినిమాతో లాంచ్ అయిన బ్యూటీ అటుపై ఆరేడు సినిమాలు చేసి టాలీవుడ్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఎక్కడ నుంచైతే వచ్చిందో మళ్లీ అక్కడికే తిరోగమనం చెందాల్సి వచ్చింది. మధ్యలో బాలీవుడ్..కోలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసింది. కానీ మాతృభాషలో దక్కిన గుర్తింపు ఇంకె భాషలో దక్కలేదు. ఈ క్రమంలో వ్యాపార వేత్త నితిన్ రాజు తో ప్రేమలో పడింది. కొన్నాళ్ల పాటు ప్రేమ అటుపై పెళ్లి సంగతి తెలిసిందే. ఇటీవలే ఓ బిడ్డకి జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రణీత సినిమా కెరీర్ ముగిసినట్లే అని అంతా భావించారు. పెళ్లైంది. ..పిల్లకి తల్లైంది ఇక కుటుంబ జీవితానికే అంకితమవుతుందని భావించారు. కానీ అమ్మడు మ్యాకప్ వేసుకోవడం లో వెనుకడుగు వేయలేదు. పెళ్లి చేసుకున్నా సినిమాల్లో కొనసాగింది. భర్తని ఒప్పించి తనకిష్టమైన రంగం వైపు రాణించాలనే కొర్కెను నెరవేర్చుకుంటుంది. మరోవైపు సోషల్ మీడియా వేదికగా సెగలు తగ్గలేదు. ఎప్పటికప్పుడు ఇన్ స్టా వేదికగా హాట్ ఫోటోలతో వెడెక్కిస్తూనే ఉంది. తల్లి అయింది కాబట్టి ఈసారైనా ఆ వేగం తగ్గుతుందని అంతా భావించారు. కానీ తగ్గేదేలే అంటూ దూసు కుపోతుందని తాజా ఫోటో చూస్తే అర్థమవుతుంది. బీచ్ లో బికినీలో దిగిన ఓ ఫోటో ఒకటిప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. బ్లాక్ కలర్ హాట్ బికినీ లో అలా వాక్ చేసుకుంటో వస్తోన్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

## తమన్నా ఇదే కరెక్ట్ రూట్ అనుకుంటే మాత్రం..!


సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. రెండు దశాబ్దాల నుంచి కథానాయికగా రాణించడం అన్నది చాలా పెద్ద టాస్క్. సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. శ్రీ సినిమాతో మొదలైన ఆమె కెరీర్ ఇప్పటికీ తన పాత్రలతో అలరిస్తుంది. సినిమా పట్ల తమన్నాకి ఉన్న ప్యాషన్, అంకిత భావమే ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఒకప్పుడు స్టార్స్ అందరితో కలిసి నటించిన తమన్నా ఇప్పుడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తుంది. బాలీవుడ్ లో వెబ్ సీరీస్ లతో కూడా అలరిస్తున్న అమ్మడు సౌత్ లో మాత్రం తన మార్క్ చాటే సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. లేటెస్ట్ గా తమన్నా ఓదెల 2 సినిమాలో నటించింది. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు సంపత్ నంది అన్నీ తానై నడిపించాడు. ఓదెల కమర్షియల్ ఫ్యాక్టర్స్ ని పక్కన పెడితే తమన్నా చేసిన ఈ అటెంప్ట్ కి ఆడియన్స్ ఇంప్రెస్ అవుతున్నారు. అంతేకాదు తమన్నా ఈ రూట్ లోనే వెళ్తే బెటర్ అని భావిస్తున్నారు. ఓదెల 2 కథ ఇదివరకు చాలా సినిమాల కథలను పోలి ఉ ందన్న టాక్ ఉన్నా తమన్నా ఇలానే ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పాత్రలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. తమన్నాలో ఉన్న అసలు నటి ఇలాంటి సినిమాలు చేసినప్పుడు మాత్రమే బయటకు వస్తుంది. ఐతే ఓదెల 2 సినిమా చేస్తున్న టైం లో తమన్నా కూడా ఇక మీదట లేడీ ఓరియెంటెడ్ సినిమాలే అది కూడా కాస్త డిఫరెంట్ గా ఉండేలా ప్లాన్ చేయాలని అనుకున్నదట. ఓదెల 2 అటెంప్ట్ కి తమన్నా వరకు మంచి మార్కులే పడ్డాయి. ఐతే నెక్స్ట్ సినిమాల్లో కథా బలం కూడా బాగుండే సినిమాలు చేస్తే తను పెట్టే ఎఫర్ట్ కి మించిన రిజల్ట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.



ఐతే ఇన్నేళ్ల కెరీర్ లో ఇప్పటికీ తమన్నాని లీడ్ రోల్ లో పెట్టి సినిమాలు చేస్తున్నారు

## స్టార్ హీరో డాటర్.. స్టన్ అయ్యేలా

బాలీవుడ్ సినిమా ప్రపంచంలో ఇటీవల కాలంలో స్టార్ హీరోలకు సంబంధించిన ఫ్యామిలీ మెంబర్స్ సినిమాల్లోకి కాస్త ఎక్కువగానే ఎంట్రీ ఇస్తున్నారు. ముఖ్యంగా స్టార్ డాటర్స్ అయితే నేటితరం గ్లామర్ హీరోయిన్స్ కి ఏ మాత్రం తక్కువ కాకుండా అడుగుపెడుతూ ఉండడం విశేషం. ఇక గత కొంత కాలంగా సైఫ్ అలీ ఖాన్ కూతురు కూడా గ్లామరస్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును అందుకునే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫోటోలకు కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఎలాంటి ఫోటోలు పోస్ట్ చేసిన కూడా నిమిషాల్లో వైరల్ అవ్వాల్సిందే. సారా అలీ ఖాన్ ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీ లో చాలా బిజీగా ఉన్న హీరోయిన్స్ లలో ఒకరు. మొదట బద్రీనాథ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఆ తర్వాత సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా నేటి తరం యువ హీరోలతో అవకాశాలు అందుకుంటోంది. ఇక అప్పుడప్పుడు బికినీ అందాలతో కూడా షాక్ ఇస్తోంది. సోషల్ మీడియాలో కూడా ఈ బ్యూటీకి ఈ మధ్యకాలంలో ఫ్యాన్ ఫ్లవర్స్ ఒక్కసారిగా పెరిగి పోయారు. ఆమె పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే ఎవరికైనా సరే దిమ్మతిరగాల్సిందే. రీసెంట్ గా మోకాళ్ళ మీద కూర్చుని ఉన్న ఒక ఫోటోలో చాలా స్టైలిష్ గా కనిపించింది. సారా గతంలో ఎప్పుడూ లేని విధంగా దర్శనమివ్వడంతో పాటు పాటు ఒక అర్థవంతమైన క్యాప్షన్ కూడా ఇచ్చింది. నేను నా మోకాళ్ళమీద లేను.. కానీ ప్రస్తుతం డైమండ్స్ దొరుకుతున్నాయి అంటూ వివరణ ఇచ్చింది.






## జిల్లనిపించిన గురు బ్యూటీ



విక్టరీ వెంకటేష్ నటించిన గురు చిత్రంతో తెలుగు వారికి పరిచయమైంది రితికా సింగ్. పాత్ర స్వభావానికి తగ్గట్టు రితిక మాస్ అప్పీల్ రఫ్ నేచర్ ఆ మూవీకి పెద్ద ప్లస్ అయ్యాయి. నటిగా మంచి మార్కులే వేసారు క్రిటిక్స్. కానీ ఎందుకనో రితిక తెలుగు సినీపరిశ్రమలో క్లిక్ కాలేదు. ప్రస్తుతానికి తమిళంలోనే అడపాదడపా నటిస్తోంది. ఏడాది కాలంగా ఆశించినంత పెద్ద అవకాశాల్ని అయితే అందుకోలేదు. అయితే ఇతర నాయికలకు ధీటుగా సోషల్ మీడియాలో కొన్ని టీజింగ్ వీడియోలు ఫోటోలను షేర్ చేస్తూ అభిమానుల్ని ఆటపట్టిస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com